


# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 9 | జూన్ | 2024 | పేజీలు : 4




# ఛత్తీస్‌గఢ్‌లో... భారీ ఎన్‌కౌంటర్

- తుపాకుల మోతతో మరోసారి దండకారణ్యం దద్దరిల్లింది
- ఏడుగురు మావోయిస్టులు మృతి
- ముగ్గురు జవాన్లకు తీవ్రగాయాలు

**భద్రాచలం, జూన్ 8, ప్రజాజ్యోతి**

దండకారణ్యం దద్దరిల్లుతోంది నిత్యం తుపాకుల మోతతో హడలెత్తిపోతుంది. ఎక్కడ చూసినా రక్తం అంటిన మరకలే దర్శనమిస్తున్నాయి. మావోయిస్టులు అమర్చిన బాంబులకు అమాయకమైన ప్రజలు మృత్యువాత పడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో శుక్రవారం మొదలైన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందగా ముగ్గురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే ఛత్తీస్‌గడ్, నారాయణపూర్ జిల్లా దంతివాడ – కొండగావ్ సరిహద్దు ప్రాంతంలోని తూర్పు బస్టర్ డివిజన్‌కు చెందిన గోబెల్ ప్రాంతంలో ముంగెడి గ్రామం పరిధిలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురు కాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందగా మరికొంత మందికి తీవ్ర గాయాలు అయినట్లు తెలిపిన ఉన్నత అధికారులు తెలియజేశారు. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు సైనికులు కుడా తీవ్రంగా గాయపడినట్లు పోలీసులు ధృవీకరించారు. నారాయణపూర్, కొండగావ్, దంతేవాడ, జగదల్‌పూర్ జిల్లాల డిఆర్జి, ఐటిబిప్పి యొక్క 45వ కార్ప్స్ చెందిన భద్రతా బలగాలు శుక్రవారం జాయింట్ ఆపరేషన్ చేపట్టగా, గోబెల్ ప్రాంతంలోని ముంగేడి గ్రామ పరిధిలో తారసపడ్డ మావోయిస్టులకు, భద్రతా బలగాలకు పెద్ద ఎత్తున ఎదురుకాల్పులు కొనసాగినట్లు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. సంఘటన స్థలం నుంచి భారీ ఎత్తున మావోయిస్టు సామాగ్రి, మందు గుండు సామాగ్రి మరియు ఆయుధాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.





## నిమిషం ఆలస్యమైనా..
# నో ఎంట్రీ

- నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 21 కేంద్రాలు
- పరీక్షరాయనున్న 8,871 మంది అభ్యర్థులు
- తొలిసారి బయోమెట్రిక్ విధానం అమలు
- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

**కొత్తగూడెం, జూన్ 8, ప్రజాజ్యోతి:**

జిల్లాలో టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించే గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మొత్తం 8,871 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. ఇప్పటికే వారికి హాల్ టికెట్లు జారీ చేశారు. పరీక్ష నిర్వహణకు మొత్తం 21 కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఇప్పటికే స్పష్టం చేశారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాత పరీక్ష ఉంటుంది. అభ్యర్థులను ఉదయం 9 గంటల నుంచి కేంద్రాల్లోకి అనుమతిస్తారు. 10 గంటల తర్వాత ఎవరినీ కేంద్రంలోకి అనుమతించరు. తొలిసారిగా బయోమెట్రిక్ విధానం ప్రవేశపెట్టడంతో అభ్యర్థులు సకాలంలోనే

మిగతా 2 లో..

## మృగశిర కార్తె...
# చేపలకు ఫుల్ గిరాకి

- కార్తె తొలిరోజు చేపలకు పెరిగిన డిమాండ్
- కొనుగోలు చేసేందుకు పోటీపడ్డ ప్రజలు

**కొత్తగూడెం, జూన్ 8, ప్రజాజ్యోతి:**

మండే ఎండకు రోళ్లు పగిలిపోయే రోహిణి కార్తె నుంచి వర్షాలతో చల్లని వాతావరణంలో మృగశిర కార్తెలోకి అడుగు పెట్టాం. కార్తె తొలిరోజే వర్షం ఉమ్మడి జిల్లాను పలకరించింది. మృగశిర కార్తె రోజు చేపల కూర తినడం ఆనవాయితీగా వస్తోంది. దానిని కొనసాగిస్తూ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రజలు మృగశిర కార్తె రోజు శనివారం చేపలు కొనేందుకు పోటీపడ్డారు. మార్కెట్లతోపాటు ఎక్కడ చూసినా చేపల విక్రయాలు జోరుగా సాగాయి.



# అక్షరయోధుడు అస్తమయం



లోపలి పేజీల్లో...

తెలుగు పత్రికారంగ దార్శనికుడు, పద్మవిభూషణ్ రామోజీరావు గారి మృతి పట్ల పలువురి నివాళులు

# నిమిషం ఆలస్యమైనా.. నో ఎంట్రీ

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షా కేంద్రాలకు చేరుకుంటే వారిని బయోమెట్రిక్ ద్వారా పరీక్షించి అనుమతిస్తారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది.

**అభ్యర్థులకు పలు సూచనలు..**

- పరీక్ష రోజు ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను కేంద్రంలోకి అనుమతిస్తారు. కచ్చితంగా 10 గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేస్తారు.
- ఉదయం 10 గంటల తర్వాత ఆలస్యంగా వచ్చినా ఎవరినీ లోపలికి అనుమతించరు.
- పరీక్షకు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్‌పై ఉన్న నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలి.
- అభ్యర్థులు హాల్ టికెట్‌తోపాటు ఒక కలర్ ఫొటో, ఒరిజినల్ ఆధార్ కార్డు/డ్రైవింగ్ లైసెన్సు, ఇతర గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తమ వెంట తెచ్చుకోవాలి.
- హాల్ టికెట్‌లో ఫొటో సరిగా కనిపించకపోతే 3 కలర్ ఫొటోలు తీసుకొని హాల్ టికెట్‌పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావాల్సి ఉంటుంది.
- అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాన్ని ముందుగా చూసుకుంటే పరీక్షరోజు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు.
- పరీక్షరాయడానికి బబ్లింగ్ బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్నుతో మాత్రమే అనుమతిస్తారు.
- పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, కాలిక్యులేటర్లు, వైట్ పేపర్స్, పెన్ డ్రైవ్స్ లాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్‌ను అనుమతించరు.
- పరీక్ష పూర్తయిన తర్వాత మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎవరినీ పరీక్షా కేంద్రం నుంచి బయటికి పంపించరు.
- అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్ చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటారు.

**8,871 మంది కోసం 21 పరీక్షా కేంద్రాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రూప్-1 పరీక్ష కోసం మొత్తం 8,871 మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా.. 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీ (లక్ష్మీదేవిపల్లి)-552 మంతి, అబ్దుల్‌కలాం ఇంజినీరింగ్ కాలేజీ-ఏ(వేపలగడ్డ)-606 మంది, అబ్దుల్ కలాం ఇంజినీరింగ్ కాలేజీ-బీ(వేపలగడ్డ)-600 మంది, కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీ (పాల్వంచ)-480 మంది, ఎస్ఆర్ జూనియర్ కాలేజీ(రామవరం ఎస్‌సీబీ నగర్) 288 మంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీ(పోస్టాఫీస్)-432 మంది, సింగరేణి మహిళా జూనియర్ కాలేజీ (కొత్తగూడెం)-408 మంది, నవభారత్ పబ్లిక్ స్కూల్(పాల్వంచ)-480 మంది, వివేకవర్ధిని డిగ్రీ కాలేజీ(లక్ష్మీదేవిపల్లి)-408 మంది, ధన్వంతరి ఫార్మసీ కాలేజీ(సుజాతనగర్)-264 మంది, సెయింట్ మేరీ హైస్కూల్(కొత్తగూడెం)-408 మంది, ఎస్ఆర్ డీజీ స్కూల్(రాంనగర్, విద్యానగర్ కాలనీ)-504 మంది, గిరిజన బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ(నవభారత్)-600 మంది, కృష్ణవేణి జూనియర్ కాలేజీ(లక్ష్మీదేవిపల్లి)-360 మంది, తెలంగాణ శ్రీచైతన్య స్కూల్ (లక్ష్మీదేవిపల్లి)-288 మంది, సింగరేణి మహిళా డిగ్రీ కాలేజీ (కొత్తగూడెం)-528 మంది, సెయింట్ జోసెఫ్ హైస్కూల్ (రుద్రంపూర్)-240 మంది, త్రివేణి స్కూల్ (లక్ష్మీదేవిపల్లి)-225 మంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల(రుద్రంపూర్)-360 మంది, డీఏవీ పబ్లిక్ స్కూల్(పాల్వంచ)-576 మంది, కేఎల్ఆర్ ఫార్మసీ కాలేజీ(పాల్వంచ)-264 మంది.. మొత్తం కలిపి 8,871 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు.

# రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



భద్రాచలం, జూన్ 8, ప్రజాజ్యోతి

భద్రాద్రి సీతారామచంద్రస్వామివారి దివ్యక్షేత్రంలో శనివారం అంతరాలయంలోని మూలవరులకు స్వర్ణ తులసి పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, నిత్య హెూమాలు, నిత్య బలిహరణం, సేవాకాలం తదితర పూజలను సంప్రదాయబద్ధంగా జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొని వచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపి, కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలను, శేష వస్త్రాలను అందజేశారు.

# వాహనాలను దొంగిలించే ముఠాను పట్టుకున్న పోలీసులు

**- మూడు ఆటోలు, ఒక కారు, ఒక ద్విచక్రవాహనం స్వాదీనం**



కొత్తగూడెం క్రైమ్, జూన్ 8, ప్రజాజ్యోతి:

కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో శనివారం ఉదయం వాహన తనిఖీల నిర్వహణలో భాగంగా అన్ని వాహనాలను క్షుణ్ణంగా చెక్ చేస్తుండగా ఒక కారు అనుమానాస్పదంగా కనిపించడంతో అందులో ఉన్నవారిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగిందని సిఐ కరుణాకర్ తెలిపారు. కారులో ఉన్న ఏడుగురు వ్యక్తులను విచారించగా వీరు దొంగతనాలు చేస్తుంటారని తేలింది. ఈ ముఠాలో వి.ఎం బంజరు, పెనుబల్లికి చెందిన గోపి, శ్రీను అను వ్యక్తులు విద్యానగర్ కాలనీ, చుంచుపల్లిలో నివాసం ఉంటున్నారు. వి.ఎం బంజరకు చెందిన ముత్తారావు, శివరాం, కొటయ్య, గద్దల శివ, లక్మణరావులతో ముఠాగా ఏర్పడి వరుస దొంగతనాలు చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం, పాల్వంచ, కొత్తగూడెంలో ఇళ్ల ముందు ఉన్న ఆటోలను, బైకులను, కార్లను దొంగిలించి అమ్ముకుని వచ్చిన సొమ్మును అందరూ పంచుకునేవారు. ఇలా కొత్తగూడెంకు చెందిన ఒక ఆటోను అమ్మేందుకు వచ్చి పట్టుబడినట్లు తెలిపారు. వీళ్ళు అందరూ కార్లలో తిరుగుతూ దొంగతనాలు చేయడం అలవాటుగా చేసుకున్నారని అన్నారు. వీరందరినీ అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్ట్ నకు తరలించినట్లు సీఐ కరుణాకర్ తెలిపారు. పట్టుబడిన వీరివద్ద నుండి ఒక కారు,మూడు ఆటోలు,ఒక బైకును స్వాదీనం చేసుకోవడమైనదని వెల్లడించారు.

# ఓసి మేనేజర్ రాజేశ్వరరావుని సన్మానించిన కార్మికులు



మణుగూరు, జూన్ 8, ప్రజాజ్యోతి:

తమ జీతపు బకాయిలు ఇప్పించడంలో తమ వంతు కర్తవ్యం గా మేమున్నామంటూ సహకారం అందించిన మణుగూరు ఓసి మేనేజర్ బి రాజేశ్వరరావుని మణుగూరు ఓసి పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికులు శనివారం నాడు ఆయన కార్యాలయంలో పుష్పగుచ్చం శాలువాతో ఘనంగా సత్కరించారు. కాంట్రాక్ట్ కార్మికులు మాట్లాడుతూ తామంతా మ్యాక్స్ సొసైటీలో పనిచేసేవారమని నిర్వహణ లోపంతో సొసైటీ రద్దు కావటం అనంతరం జనరల్ టెండర్ గా మార్పు జరుగుతున్న సమయంలో ఒడిదుడుకులు రావటం ఈ నేపద్యంలో మణుగూరు ఓసి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాసచారి, మేనేజర్ రాజేశ్వరరావు ఎంతగానో అండగా నిలబడ్డారన్నారు. వారికి కృతజ్ఞత పూర్వకంగా ఆత్మీయ సత్కారం నిర్వహించమన్నారు. అలాగే ఐ ఎఫ్ టి యు నాయకులు తమకు ధైర్యం చెప్పడంతో పాటు అందరినీ సమన్వయ పరిచి సమస్య పరిష్కారానికి ఎంత గానో కృషి చేశారని "కష్టంలో ఉన్నప్పుడే మేమున్నామంటూ భరోసా ఇచ్చేవాడే నిజమైన నాయకుడు" అని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. బకాయిలు ఇప్పించడంలో బిల్లులు త్వరగతిన అయ్యేలా కృషి చేసిన ఏరియా జిఎం దుర్గం రామచందర్ కి, ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లుకి, ప్రాజెక్ట్ అధికారి బి శ్రీనివాసచారి కి, మేనేజర్ రాజేశ్వరరావు కి, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్ కి మణుగూరు ఓసి యాజమాన్యం, ఏరియా యాజమాన్యం, అకౌంట్స్ విభాగం ప్రత్యేకించి సివిల్ విభాగం అధికారులు సిబ్బంది సహకారం మరువలేనిది అన్నారు. అందరికీ ధన్యవాదాలు తెలిపారు, కార్యక్రమంలో భాగంగా జిఎం కార్యాలయంలో మణుగూరు ఓసి కార్యాలయం సివిల్ కార్యాలయాల్లో స్వీట్లు పంచి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ అధికారి భాస్కర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం రమేష్ బాబు, నవీన్, అవినాష్, ఎస్ పి చారి, ఐ ఎఫ్ టి యు నాయకులు నా సర్ పాషా, మంగీలాల్, సూపర్వైజర్ మల్లారెడ్డి, కాంట్రాక్ట్ కార్మికులు పి పద్మ, పి భద్రమ్మ, నంద కుమారి, రాజేశ్వరి, రమణమ్మ, డి లక్ష్మి, ఆర్ లక్ష్మి, రేణుకమ్మ, కృష్ణవేణి, శ్రీను, కిరణ్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో పవన్ కుమార్ జన్మదిన వేడుకలు

మణుగూరు రూరల్, జూన్ 8, ప్రజాజ్యోతి:




సింగరేణి ఎం ఎం సి లబ్ధిదారుల సంఘం మణుగూరు ఏరియా అధ్యక్షురాలు మేదరి పద్మ తన కుమారుడు పవన్ జన్మదిన వేడుకలు శనివారం మధ్యాహ్నం అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం లో ఘనంగా నిర్వహించారు, వృద్ధుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వృద్ధులు పవన్ కు జన్మదిన శుభాకాంక్షలు తోపాటు ఆశీస్సులు అందజేశారు, వృద్ధాశ్రమా నికి 50 కిలోల బియ్యాన్ని వృద్ధులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు, స్థానిక ఓసి- 2 ,బి-రిలే డంపర్ ఆపరే టర్ జల్లా రమేష్ తన వంతు కర్తవ్యం వృద్ధాశ్రమానికి పాతిక కేజీల బియ్యా న్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటు కున్నారు, ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్ పాషా మాట్లాడుతూ దాతల దాతృత్వాన్ని ప్రశంసించారు, రాబోయే వర్షాకాలం లో నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల వృద్ధులు వృద్ధాశ్రమం నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు, వృద్ధాశ్రమంలో పాతికమంది వరకు పండుటాకులకు ఆశ్రయం కల్పించామని దాతల సహకారంతో నిర్విఘ్నంగా ఈ కార్యక్రమం కొనసాగు తొందని సింగరేణి సేవా సమితి మరియు ఉద్యోగుల సహకారం మరు వలేనిది అన్నారు,గతంలో సింగరేణి ఆధ్వర్యంలో వైద్యులు నెలకు ఒకసారి వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధుల కు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులు అందజేసే వారని కరోనాతో నిలిచిపోయిన ఉచిత మెడి కల్ క్యాంప్ పునరుద్ధరించాలని వృద్ధా శ్రమం నిర్వాహకులు షేక్ షేహనాజ్ సింగరేణి యాజమాన్యాన్ని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఎం ఎం సి లబ్ధిదారుల సంఘం అధ్యక్షురాలు మేదరి పద్మ,పావని సామాజిక కార్యకర్త ఏ మంగీలాల్, వెంకటేష్, వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ మెహరాజ్, భద్రం,వృద్ధులు పాల్గొన్నారు.

# పత్రికా రంగంలో మహోన్నత శిఖరం

**- జర్నలిస్టుల విలువను పెంచిన వ్యక్తి**
**- రామోజీరావు సంతాప సభలో పలువురు వక్తలు**

*అశ్వారావుపేట, జూన్ 8, ప్రజాజ్యోతి:*

పత్రికా రంగంలో మహోన్నత శిఖరానికి చేరిన వ్యక్తి రామోజీరావుని ఈనాడు దినపత్రిక అధిపతిగా జర్నలిస్టుల విలువలను ఆయన కాపాడారని పలువురు వక్తలు కొనియాడారు. పత్రికా రంగ ప్రముఖులు, కీర్తిశేషులు రామోజీరావు సంతాపసభ ప్రెస్ క్లబ్ అశ్వరావు పేట ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులు పాశం రామారావు శీమకుర్తి శ్రీనివాస రావులు సమక్షంలో స్థానిక వివేకా నంద కూడలిలోని పాత ఎంఎడీవో కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించారు. ప్రెస్ క్లబ్ సభ్యులు పలు పార్టీలకు చెందిన



నాయకులు వక్తలు మాట్లాడుతూ రామోజీరావు జర్నలిస్టు విలువలకు గొప్ప అర్ధం చెప్పిన వ్యక్తి అని, తన భావ ప్రకటనా స్వేచ్ఛను వెల్లడించడానికి భయపడే తరుణంలోనూ నిజాలు నిర్భయంగా వెల్లడించిన ఏకైక పత్రికగా ఈనాడును చూశామన్నారు. ఆయన పేరుకున్న కీర్తి అజరామరమని.. పత్రికారంగాన్ని ఎంచుకున్న ఎంతోమందిలో స్ఫూర్తినింపారని, కొన్ని సమయాలలో ప్రభుత్వాలు ఇబ్బంది పెట్టినా ధైర్యంగా ముందడుగు వేశారని.. రిటర్మెంట్ అన్న పదాన్నే ఆయన ఒప్పుకోరని.. మనిషి బతికున్నంతకాలం పనిచేస్తూనే ఉండాలన్న ఆకాంక్ష ఆయనదన్నారు. ఆయనను కోల్పోవడం యావత్ తెలుగు జాతికి పత్రికా ప్రపంచానికి తీరని లోటని, అటువంటి వ్యక్తి ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో నేటి యువత ఆదర్శంగా తీసుకొని అడుగు వేయాలన్నారు ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# నిరుపేద మహిళలకు గొడుగులు పంపిణీ



*బూర్గంపాడు, జూన్ 8, ప్రజాజ్యోతి*

ఐటీసీ అనుబంధ సేవా సంస్థ అయిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర సారపాక వారు పది మంది నిరుపేద మహిళలకు పళ్ళు, కూరగాయలు, అమ్ముకునే నీడనిచ్చే పెద్ద గొడుగులను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ మంచిగా జీవన ఉపాధి పొందాలని కోరారు. అదే విధంగా జాగ్రత్తగా వీటిని వినియోగించుకోవాలని సూచించారు. ప్రయోజనం పొందే మహిళలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ, జయంతి కుమార్, జంగల్ రావు, నాగ మల్లేశ్వరరావు, రాంబాబు, సుధాకర్ రెడ్డి, ప్రతాప్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణపై అవగాహన



*టేకులపల్లి, జూన్ 8, ప్రజాజ్యోతి:*

ప్రమాదాల నివారణపై కార్పొరేట్ జియం సేఫ్టీ గురవయ్య ఆదేశాల మేరకు శనివారం కోయాగుడెం ఓసిలో ఉద్యోగులకు భద్రతపై ఏరియా జియం జాన్ ఆనంద్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గతంలో ప్రతీ సంవత్సరం జూన్ నెలలో ఒక ఫాటల్ ఏక్సిడెంట్ జరుగుతుం దేదన్నారు. గత సంవత్సరం జూన్ లో సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలతో ఎటువంటి ప్రమాదాలు లేని జూన్ నెలను సాధించగలిగా మని తెలిపారు. అలాగే ఈ సంవత్సరం కూడా ఎటువంటి ప్రమాదాలు లేని జూన్ నెల సాధించాలని ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. నా రక్షణ నా బాధ్యత, నా రక్షణ నా కుటుంబ రక్షణ అని నినాదం చేస్తూ ప్రతి కార్మికుడు డిస్ట్రిబ్యూషన్ అయిన తర్వాత పది రక్షణ సూత్రాలను తప్పక గుర్తు చేసుకోవాలని, తాను చేసే పనిపై పూర్తి అవగాహన ఉండాలని, యస్ఓపిలను చదివి అవగాహన చేసుకోవాలని, సరియైన రక్షణ పరికరాలు, రక్షణతో కూడిన పని విధానములను పాటించాలన్నారు. ఉద్యోగులు అందరు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించి సంతోషంగా ఉండాలని, రక్షణే ప్రతి వ్యక్తికి జీవన విధానం కావాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ వి. శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ రాజు, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ సూర్యనారాయణ రాజు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆర్థిక అభివృద్ధికి విద్య సంపద తోడ్పాటు కావాలి

**- ప్రతి ఒక్కరూ చదువుకోవాలి**
**- బంజర గ్రామంలో బడిబాట**

*బూర్గంపాడు, 8 జూన్, ప్రజాజ్యోతి*

నిరుపేద కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ఆ కుటుంబంలో ఉన్న పిల్లలు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగితేనే ఆర్థికంగా బలపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదినారాయణ అన్నారు. శనివారం మొరంపల్లి బంజర గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం గ్రామ పురవీధుల్లో గ్రామ పెద్దలు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి పిల్లలు పాఠశాలకు వచ్చి చదువుకోవాలని అందుకు తల్లిదండ్రులు బడి ఈడు పిల్లలను పాఠశాలకి పంపించే విధంగా చొరవ చూపాలని అన్నారు. మారుమూల పల్లె గ్రామాలలో విద్య కుసుమాలు ఉన్నత స్థాయికి వెళ్లి అనుకున్న లక్ష్యాన్ని సాధించినప్పుడు తన కుటుంబంతో పాటు తమ గ్రామాన్ని కూడా అభివృద్ధి చేసుకోవడానికి విద్య తోడ్పాటు అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు ప్రధానంగా తమ తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించగలరని కోరారు. నూటికి నూరు శాతం గ్రామంలో ఉన్న ప్రతి పిల్లలు చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించి మంచి ప్రయోజకుల తీర్చిదిద్దే సామర్థ్యం తమ ఉపాధ్యాయుల్లో ఉందన్నారు. పాఠశాలలకు మీరు పంపించండి మీ పిల్లల భవిష్యత్ మాది అని తమ తమ



చేతుల మీదగా తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యంగా గ్రామంలో పెద్దలు కూడా ఆసక్తి చూపి పిల్లలు బడికి పంపించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపి బడి ఈడు పిల్లలను పాఠశాలకు పంపించాలని కోరారు. గ్రామం లో ఉన్న పాఠశాల పచ్చని వాతావరణంలో ఆహ్లాదకరమైన చెట్ల మధ్య ఆదర్శవంతమైన పాఠశాల భవనంలో ఆరోగ్యంతో విద్యార్థులు చదువులు కొనసాగిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, ఉమా, సుజాత, రమ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరోమణి, ఉపాధ్యాయులు శంకర్, పద్మ, కృష్ణ, అంగన్వాడి టీచర్లు కృపారాణి, పద్మ, అమ్మ ఆదర్శ్ పాఠశాల చైర్మన్ చేతులు నాగమణి, తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ గెలుపుతో భద్రాచలంలో కాంగ్రెస్ విజయోత్సవ సంబురాలు

*భద్రాచలం, జూన్ 8, ప్రజాజ్యోతి*

ఖమ్మం, నల్గొండ, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన తీన్మార్ మల్లన్న భారీ విజయం సాధించిన నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య గారి క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ భద్రాచలం మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్ గారు మాట్లాడుతూ... సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా, సమస్యలపై స్పందించే గుణం ఉన్నకాంగ్రెస్ నేతగా తెలంగాణలో అందరికీ సుపరిచితులుగా ఉన్న తీన్మార్ మల్లన్న ప్రత్యర్థులకు ముచ్చెమటలు పట్టించి అఖండ మెజార్టీతో గెలుపొందటం సంతోషకరమన్నారు. ఓట్లేసి గెలిపించిన పట్టభద్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయానికి కష్టపడిన కాంగ్రెస్ శ్రేణుల శ్రమ మరువలేనిదని ప్రశంసించారు. తీన్మార్ గెలుపుతో పట్టభద్రుల ఆకాంక్షల నెరవేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మళ్ల వెంకటేశ్వరావు బంధం శ్రీనివాస్ గౌడ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు




చింతిర్యాల సుధీర్ మణి రాంప్రసాద్ కాపుల శ్రీను బసవరాజు మహిళా కాంగ్రెస్ సరిత హసీనా వసీమ మౌనిక జయ సేవాదళ్ అశోక్ శీలం రామ్మోహన్ రెడ్డి , సింగ్ నాగేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామోజీరావుకు నివాళులర్పించిన కిషోర్



*బూర్గంపహాడ్, జూన్ 8, ప్రజాజ్యోతి*

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లో గల ఐటిసి ప్రముఖ కాంట్రాక్టర్, కాంగ్రెస్ నాయకులు గూగులోత్ కిషోర్ హైదరాబాదులోని రామోజీ ఫిలిం సిటీ వ్యవస్థాపకులు, ప్రముఖ జర్నలిస్ట్,ఈనాడు పత్రిక, ఈటీవీ ఛానల్ అధినేత రామోజీరావు మరణించిన విషయం తెలుసుకుని హైదరాబాదులోని ఫిలిం సిటీ లో గల రామోజీరావు మృతదేహాన్ని సందర్శించి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామోజీరావు మరణం తెలుగు రాష్ట్రాలకు తీరని శోకమని అన్నారు.

# ఈనాడు రామోజీరావుకి ఘన నివాళులు

**భద్రాచలం, జూన్ 8, ప్రజాజ్యోతి**

భద్రాచలం కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరిమి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య క్యాంపు కార్యాలయంలో సోమవారం రామోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిర్యాల రవికుమార్ మాట్లా డుతూ పత్రికా రంగానికి రామోజీ రావు చేసిన సేవలను కొనియాడారు. జర్నలిజానికి ఆయన దిక్సూచి లాంటి వారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమ్మళ్ల వెంకటేశ్వరావు, బంధం శ్రీనివాస్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చింతిర్యాల సుధీర్, మణి రాంప్రసాద్, కాపుల శ్రీను, బసవ రా జు, మహిళా కాంగ్రెస్ నాయకులు సరిత, హసీనా, వసీమ, మౌనిక, జయ సేవాదళ్ అశోక్, శీలం రామ్మోహన్




రెడ్డి, ఐఎన్టీయూసీ సింగ్ నాగేశ్వర రావు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవ కావత్‌ను జయప్రదం చేయండి : ఎంఎంఎస్

**భద్రాచలం,జూన్ 8, ప్రజాజ్యోతి.**

స్థానిక అశోక్ నగర్ కాలనీ నందు మహాజన మహిళ సమైఖ్య (ఎంఎంఎస్ )ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్.కె సల్మా అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహాజన మహిళా సమైఖ్య ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత పాల్గొని మాట్లాడుతూ... జూలై 7న వరంగల్ పట్టణంలో జరిగే ఎమ్మార్పీఎస్ 30 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మగౌర కవాతు ను జయప్రదం చేయాలని మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఇచ్చిన పిలుపుని జయప్రదం చేసేందుకు మహాజన మహిళా లోకం సనాదం కావాలని, వరంగల్లో జరిగే ఆత్మగౌర కవాతుకు మహాజనులంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహాజన మహిళ సమైఖ్య (ఎంఎంఎస్) నూతన నిర్మాణం నూతన కమిటీల నిర్మాణం చేసేందుకు చైతన్యమైన మహిళా యువ నాయకత్వం సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు ప్రజా పోరాటానికై ఐక్యం కావాలని పిలుపు



నిచ్చారు ఈ కార్యక్రమంలో మహాజన మహిళ సమైఖ్య (ఎంఎంఎస్) జిల్లా అధికార ప్రతినిధి తెల్లంసమ్మక్క జిల్లా ఉపాధ్యక్షురాలు కంచర్ల కుమారి, కొప్పుల నాగమణి , రహిమ, నిర్మలమ్మ, బుర్ర నాగలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

## ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్



**భద్రాచలం, జూన్ 8, ప్రజాజ్యోతి**

10వ తేదీ సోమవారం భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్నటువంటి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయము నందు వరంగల్ శరత్ మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితముగా పరీక్షలు నిర్వహించి క్యాటరాక్టు కలిగిన వారిని అదే రోజు వారి వాహనములలో వరంగల్లు తీసుకువెళ్లి ఆపరేషన్ చేసి తిరిగి తీసుకువస్తారని, క్యాటరాక్టు కలిగిన వారికి ఉచిత మందులు, ఉచితంగా రవాణా సౌకర్యము ఉచిత సౌకర్యం కల్పించి ఆపరేషన్లు నిర్వహించి తిరిగి భద్రాచలంలోనే మన కార్యాలయం వద్ద దింపుతారని, ఈ కార్యాలయమునకు వచ్చినప్పుడు హెల్త్ కార్డు తప్పనిసరిగా తీసుకురావలసిందిగా కోరుతున్నామని ,తెల్ల రేషన్ కార్డు కలిగిన ఆరోగ్యశ్రీ వారికి కూడా ఉచితముగా కంటి పరీక్షలు నిర్వహిస్తారు. కావున సమయము ఉదయం 10 నుండి ఒంటిగంట వరకు పరీక్షలు నిర్వహిస్తారని ,ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారికి కూడా ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని ఒక ప్రకటనలో తేలిపారు. ఈ కార్యక్రమంలో బందు వెంకటేశ్వరరావు అధ్యక్షులు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం, కేఎస్ఎల్వి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి ఆల్ పెన్షనర్ అసోసియేషన్ భద్రాచలం, డి.కృష్ణమూర్తి కోశాధికారి ఆల్ పెన్షనర్ అసోసియేషన్ భద్రాచలం తధితరులు పోల్గొన్నారు.

# సైడ్ డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించాలి



**మణుగూరు, జూన్ 8, ప్రజాజ్యోతి**

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని స్టేట్ బ్యాంక్ పక్కన ఉన్న సైడ్ డ్రైనేజీ, పాత ఆంధ్ర బ్యాంకు పక్కనే ఉన్న సైడ్ డ్రైనేజీలో ఉన్న చెత్తను రానున్న వర్షాల దృష్ట్యా ముందస్తు గా తొలగించాలని మణుగూరు సామాజిక కార్యకర్త కర్నె రవి కోరారు. ఈ మేరకు శనివారం మణుగూరు సింగరేణి ఎస్ఓ టు జిఎం శ్యామ్ సుందర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. రానున్న వర్షాకాలంలో భగత్ సింగ్ నగర్, సుందరయ్య నగర్, బాలాజీ నగర్ మొదలైన వార్డు లో ఉన్న ఇల్లులు నీటిలో మునిగే అవకాశం ఉందని, గతంలో 2020 సంవత్సరం ఇది విధంగా నీటి మునిగే ప్రజలు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు. గతాన్ని దృష్టిలో ఉంచుకుని సింగరేణి అధికారులు తక్షణమే స్పందించి సైడ్ డ్రైనేజీ పుడిక తీసే లా చర్యలు తీసుకోవాలని కోరారు.

# లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు





**ఇల్లందు, జూన్ 8, ప్రజాజ్యోతి:**

లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం ఇల్లందు కోర్టు ఆవరణంలో జాతీయ లోక్ అదాలత్ ను పురస్కరించుకొని న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి మాట్లాడుతూ రాజీ పడదగిన కేసులలో ఇరు వర్గాల కక్షిదారులు కోర్టుకు వచ్చి రాజి కుదిర్చుకున్నట్లయితే సత్వర పరిష్కారం లభిస్తుందని, వారి విలువైన సమయం, డబ్బును ఆదా చేసుకో వచ్చన్నారు. అదేవిధంగా ఎవ్వరు నష్టపోకుండా ఇరు వర్గాలు గెలిచినట్లేనని, ఒకసారి లోక్ అదాలత్ లో రాజీపడినట్లయితే పైకోర్టుకు అప్పిలు వెళ్లే అవకాశం ఉండదని తెలిపారు. అదేవిధంగా కక్షిదారులు గ్రామస్థాయిలో పంచాయతీ నిర్వహించి రాయించుకున్న అగ్రిమెంట్లు కోర్టులో చెలుబాటు కావని వాటికి చట్టబద్ధత ఉండదని సూచించారు. కోర్టుకు వచ్చి రాజీ పడ్డ కేసుల్లో చట్టబద్ధత ఉంటుందని, కాబట్టి కక్షిదారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కె. ఉమమాహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, లోక్ అదాలత్ సభ్యులు సిహెచ్. నవీన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు ఎన్. చెన్నకేశవరావు, తుమ్మలపల్లి ప్రభాకర్, దంతాల ఆనంద్, పి. బాలకృష్ణ, పప్పుల గోపీనాథ్, ఎండి ఖాసిమ్, పైల జయప్రకాష్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి

**మణుగూరు, జూన్ 8, ప్రజాజ్యోతి**



హిందుస్థాన్ ఓవర్సీస్ ప్రైవేట్ కంపెనీ యాజమాన్యం కార్మికులపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఏఐటీయూసీ మణుగూరు బ్రాంచ్ ఉపాధ్యక్షులు వై.రాంగోపాల్, కార్యదర్శి ఆదేర్ల సురేందర్ ప్రకటనలో తెలిపారు. కార్మిక వేతన చట్ట ప్రకారం వేతనాలు అడిగితే వేధింపులు చెయ్యడం పనిలో నుండి తొలగించడం కార్మికులను రెచ్చగొట్టమే అవుతుందని అ న్నారు. అనేక మార్లు విన్నవించిన మణుగూరు హిందుస్థాన్ ఓవర్సీస్ ప్రయివేటు కంపిని యాజమాన్యం పట్టించు కోకపోవడం సహనాన్ని కోల్పోయే పరిస్థితికి కారణం కావద్దని అన్నారు. రోజుకి 12 గంటలు పని చేపించడం కార్మిక చట్టా నికి విరుద్ధామని అన్నారు. అలాంటి యాజమాన్యపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనివార్యంగ 6గురి కార్మి కులను తీసివేయాంపై వారు మండి పడ్డారు. వెంటనే అట్టి కార్మికులను పనిలోకి తీసు కోవాలని లేకుంటే జరిగే నష్టానికి హిందుస్థాన్ కంపినే బాధ్యత వహించాలని అన్నారు. రక్షణ పరికరాలు లేకుండా పని చేపిస్తే జరిగే ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహిస్తారో. చెప్పాలని హెచ్చరించారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేకుంటే సమ్మె తప్పదని అన్నారు. మణుగూరు ఏరియా ఎస్ ఓ టు జనరల్ మేనేజర్ శ్యాంసుందర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఏఐటీయూసీ మణుగూరు మండల కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు అవినాష్ జావీద్ శివ కార్మికులు పాల్గొన్నారు.

# కమలాపురం గ్రామ సమస్యలను పరిష్కరించండి



**మణుగూరు రూరల్, జూన్ 8, ప్రజాజ్యోతి**

మణుగూరు మండల కేంద్రం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శనివారం మున్సిపాలిటీ లోని గోదావరి వరద ప్రభావిత ప్రాంతం అయిన కమలాపురం గ్రామ ప్రజలు వరద ప్రభావిత సమస్యలపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను కలిసి గ్రామంలోని పలు సమస్యల గురించి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, గోదావరి వరద వల్ల భవిష్యత్తులో ప్రజలు ఇబ్బందులు పడకుండా సమగ్రమైన సర్వే నిర్వహించి లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికీ ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

